క్లుప్తంగా

చెత్తరహిత మున్సిపాలిటీయే ధ్యేయం

నాగార్జునసాగర్ : స్వచ్ఛసర్వేక్షన్‌లో(2.0) భాగంగా ఇండియన్ స్వచ్ఛత హీ లీగ్ (ఐఎస్ఎల్2.0)కార్యక్రమంలో నందికొండ చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఆదివారం చైర్‌పర్సన్ కర్ణఅనూషారెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, మోప్మా సిబ్బంది శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, రోడ్ల మీద చెత్తను బుద్ధవనం నుండి విజయవిహార్ వరకు శుభ్రం చేశారు. రహదారిపై ర్యాలీ నిర్వహిస్తూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్‌ను నిషేధించాలని నినాదాలు చేశారు.

డెస్క్ బెంచీల బహూకరణ

పెద్దవూర : మండలంలోని ఊరబావితండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా డెస్క్ బెంచీలను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా నాట్కో ట్రస్టు ఎగ్జిక్యూటివ్ జీఎల్ఎన్ రావు మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాలలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

హాలియా : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు సహకారం అందించడం అభినందనీయమని రామడుగు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కట్టా మధుసూధన్ అన్నారు. దాత బిక్కుమాళ్ల వెంకటనారాయణ, ఉషారాణి మనుమడు శివాన్ష్ అక్షరాభ్యాసం సందర్భంగా రామడుగు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పలకలు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మజ్జిగపు వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీరాములు, సెక్రటరీ శంకర్, దాతలు దత్రినేష్, అరుణ పాల్గొన్నారు.

విగ్రహాల పంపిణీ

హాలియా : వినాయక చవితి సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల్లోని గ్రామాలకు సుమారు 420 గణపతి పెద్ద విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు.

డిండి : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమనగంటి అలివేలమ్మ, కస్తూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఉచితంగా మట్టి వినాయకులను ఎస్ఐ సైదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏటి.రాధిక, ఏటి.కృష్ణ, బాల్‌రెడ్డి, రమేష్, శ్రీను, సైదా, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వేములపల్లి : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రావులపెంట గ్రామానికి తరికొప్పుల సైదులు, పజ్జూరి లింగస్వామి, ఇంద్రపల్లి సైదులు, ఉత్తెర్ల సైదులు ఎలాంటి అనుమతులు లేకుండా రావులపెంట గ్రామ శివారులోని మూసీ వాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా శెట్టిపాలెం గ్రామ శివారులో పట్టుకున్నామన్నారు. ఈమేరకు ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులతోపాటు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన 30 మంది ఆదివారం టీపీసీసీ సభ్యుడు, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, కేతావత్ బిల్యానాయక్, రమావత్ జగన్ లాల్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్, వేర్వేరు పార్టీల నుంచి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో సయ్యద్ జాని, మహమ్మద్ జాని, మహమ్మద్ అజ్మద్, రమేశ్, జలాల్ పాషా, ముని తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల పద్మకు సాహితీ పురస్కారం

మిర్యాలగూడ అర్బన్ : ప్రముఖ కవుల జయంతులను పురష్కరించుకుని ఉమ్మడి జిల్లా స్థాయిలో సామాజిక సమరత వేదిక జిల్లా వాబాగ్ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని భువనగిరి పట్టణంలో నిర్వహించారు. దీనిలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఉప్పల పద్మ సాహితీ సేవ, బహుముఖమైన సేవలను గుర్తించి సమరత సాహితీ పురస్కారాన్ని అందజేశారు. జాతీయ సాహిత్య పరిషత్ ఉపాధ్యక్షుడు వడ్లూరి ఆంజనేయులు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదిక కన్వీనర్ బండిరాజు, స్వామి, రంగయ్య, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, ఉప్పలయ్య, జయశ్రీ, విజయలక్ష్మి తదితరులున్నారు.

ఆరు గోవులు పట్టివేత

చింతపల్లి : మల్లేపల్లి వైపు నుంచి హైదరాబాద్ వైపునకు గోవులను తరలిస్తున్న ఓ వాహనాన్ని ఆదివారం భజరంగ్‌దళ్ నాయకులు అడ్డుకున్నారు. మల్లేపల్లి సంత నుంచి హైదరాబాద్ కబేళాలకు ఆరు గోవులను తరలిస్తున్న టాటా ఏస్ వాహనాన్ని చింతపల్లి సమీపంలో పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు.

తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలు

హాలియా : జాతీయ సమైక్యతా దినోత్సవాలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం పంపత్‌కుమార్, అనుముల మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

చింతపల్లి : జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, ఎంఈఓ, వైద్యశాల, పీఏసీఎస్, మార్కెట్ యార్డులలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలుస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, కమిషనర్ వెంకటయ్య, వైస్ చైర్మన్ రహత్‌అలీ, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, కృష్ణ, ప్రదీప్, మధు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ సమాజం అడుగుపెట్టి 76వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంటగిరి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్దవూర : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరోజ, పీహెచ్‌సీలో డాక్టర్ నగేష్, జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం కె.శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ కొల్లు బాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, జెండా ఆవిష్కరించారు.

నాగార్జునసాగర్ : తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ కర్ణఅనూషాశరత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే సాగర్‌డ్యాం సర్కిల్ కార్యాలయంలో నాగేశ్వర్‌రావు, ఎస్‌పీఎఫ్‌కార్యాలయంలో భాస్కర్ ,సీఐ కార్యాలయంలో సీఐ బీసయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సంపత్ గౌడ్ తదితరులు జెండాలను ఆవిష్కరించారు.

అడవిదేవులపల్లి : జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, పోలీస్ స్టేషన్‌లో హరిబాబులతో పాటు గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాను జాతీయ గీతాన్ని అవలంబించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కురాకుల చిన రామయ్య, డిప్యూటీ తహసీల్దార్ రఘు, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ తదితరులున్నారు.

మాడుగులపల్లి: మండల వ్యాప్తంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు, తహసీల్దార్ జమీరొద్దీన్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. పలు గ్రామాల్లో సర్పంచులు పంచాయతీ కార్యాలయాల ఎదుట జెండా ఎగురవేసి స్వీట్లు పంచారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జున్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భగవాన్ నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సురేష్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేములపల్లి : తెలంగాణ జాతీయ సమైక్యతా వేడుకల్లో భాగంగా ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సునీత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయ్‌కుమార్, పీహెచ్‌సీలో డాక్టర్ సుచరితలు జాతీయ జెండాను ఎగురవేశారు.

కొండమల్లేపల్లి : సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.దివ్యరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, పంచాతీ కార్యదర్శి వీరబాబు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


హాలియా : మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య


మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయంలో..


నాగార్జునసాగర్ : మున్సిపాలిటీ కార్యాలయంలో..


మాడుగులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


తిరుమలగిరి(సాగర్) : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ


అడవిదేవులపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


పెద్దవూరలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ అనురాధ, తదితరులు


విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారి అన్నారు. ఆదివారం పట్టణంలోని శివాలయంలో పట్టణ స్వర్ణకారుల సంఘం, చింతపల్లి రోడ్డు అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్‌లో కార్పెంటర్స్ యూనియన్ భవనంలో, మిర్యాలగూడ మండలంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి దేవాలయం వద్ద విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సైదాచారి, ఈశ్వరాచారి, మధు, అశోక్, బ్రహ్మచారి, ఎం. రాము, సంతోష్, నగేష్, సతీష్ తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని మల్లేలగట్టు వద్ద ఆదివారం శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించి విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ మనుమ సంఘం అధ్యక్షుడు కర్నెకంటి జంగాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.వెయ్యి కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర కిరణ్, మల్లోజు వీరాచారి, నాగభూషణ్‌చారి, పోలోజు శివ, కర్నెకంటి అచ్యుతాచారి, కోటాచారి, వెంకటాచారి, విష్ణుమూర్తి, వినోద్, వెంకటాచారి పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే


జాతీయ జెండా, సీపీఐ జెండా ఎగురవేస్తున్న నాయకులు

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో 75వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మొదటగా జాతీయ జెండాను సీపీఐ సీనియర్ నాయకులు యాసాని పాండురంగారెడ్డి, సీపీఐ జెండాను పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉప్పునూతల వెంకటయ్య, బొమ్మ అచ్చయ్య, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, జూలురి వెంకట్రాములు, ఎండీ.మైనొద్దీన్, మల్లయ్య, తదితరులున్నారు.

మోదీ జన్మదిన వేడుకలు

దేవరకొండ : భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేశ్, కేతావత్ లాలునాయక్, నాయకులు చెనమోని రాములు, కళ్యాణ్‌నాయక్, గాజుల మురళి, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, గంజి హరి, ఇడెం రవి, నీల ఇందిర, సైదులు, బెలిదె మాధవి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ప్రధాని నరేంద్ర మోదీ 73వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఎర్రగుంటతండాలో బీజేపీ నాయకులు, మీర్‌పేట్ కార్పొరేటర్ నీలా రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం తండాలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో భోగ్‌బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోతెం కర్ణాకర్, మల్లారెడ్డి, గంజి సత్యనారాయణ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ : బస్టాండ్ వద్ద కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులుల

ఘనంగా లింగమయ్య స్వామి బోనాలు


బోనాలతో వెళ్తున్న మహిళలు

డిండి : మండల కేంద్రంలోని లింగమయ్య స్వామి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనమెత్తిన మహిళలు డప్పు చప్పుళ్లతో పోతురాజులు విన్యాసాల నడుమ బొడ్రాయి వద్ద నుండి బయలుదేరి గ్రామ పుర వీధుల గుండా తిరుగుతూ స్వామి వారి ఆలయానికి చేరుకుని నైవేథ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు ఏటి.రాధిక కృష్ణ, బూషిపాక వెంకటయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీను, మల్లయ్య, సలయ్య, నీరంజన్, వీరయ్య, అంజి, పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

హాలియా : ఈనెల 18 నుంచి నిర్వహించనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హాలియాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మడుపు శ్రీనవాస్ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అనుముల మండల ఇన్‌చార్జ్ గార్లపాటి ప్రసాద్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన దీక్షలో నాయకులు మడుపు సూరయ్య మాదిగ, కోటేష్, మధు, శ్రీకాంత్, మహేష్, ఎల్లయ్య, ఏసు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న నాయకులు

ఘనంగా విమోచన దినోత్సవం

మిర్యాలగూడ టౌన్ : పట్టణ బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే పట్టణంలోని ఆర్య సమాజ మందిరంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు బంటు సైదులు, తళ్లం అశోక్, ఎడ్ల రమేష్, నాగిరెడ్డి, సీతారాంరెడ్డి , గౌరవ అధ్యక్షులు ఉట్కూరి రంగయ్య, అధ్యక్షులు గుంటూరు జనార్ధన్, కార్యదర్శి సత్యనారాయణచారి, కోశాధికారి మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తెలంగాణ రాష్ట్ర విమోచనదినోత్సవం సందర్భంగా మండలకే ంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బూత్ అధ్యక్షుడు కిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకరాలు కంకణాల నివేదితారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మామిడి వినోద్, నాయకులు నాగిరెడ్డి, ఉపేందర్, రామకృష్ణ, శివ, కిరణ్, వెంకటేశ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

హాలియా : పట్టణంలో బీజేపీ నిర్వహించి తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ సాగర్ నియోజకవర్గ నాయకురాలు కంకణాల నివేదితా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రవికుమార్ కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు.

పెద్దవూర : పట్టణలో కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఏరుకొండ నర్సింహులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బహుజన సింహగర్జన సభను జయప్రదం చేయాలి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే 7న హాలియా పట్టణంలో నిర్వహించనున్న బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేశ్ పిలుపునిచ్చారు. బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు చేపట్టిన బహుజన చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం మండలంలోని మారేపల్లి, పులిమామిడి, కుపాసిపల్లి, రామడుగు, చింతగూడెం, శ్రీనాథపురం గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి భీం ప్రసాద్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కన్వీనర్ విజయ, సహాని, రమేష్, సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.


మారేపల్లిలో అవగాహన కల్పిస్తున్న బీఎస్పీ నేతలు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఏక్కడో ఓ చోట స్థిరపడ్డ స్నేహితులు కలుసుకోవడంతో ఆనందంగా ఉందని, ఆనాటి జ్ఞాపకాలు మరువలేనివని పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అనంతరం పదో తరగతిలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగం మురళిదర్, పెదెం వెంకటేశ్, ఠాకూర్ రమేష్ సింగ్, సైదులు, రాజు, లలివేలు, మంగ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

కొండమల్లేపల్లి : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు పోలీసు శాఖ అనుమతి పొందాలని కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎండీ.గౌస్‌పాషా, కబీర్‌ఖాన్, నగేశ్, గురువయ్య, తన్నీరు యాదగిరి, సైదానాయక్, మోహన్, కొత్త అఖిల్, భరత్, కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందించాలి

వేములపల్లి : వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో విద్యుత్ సరిగా లేకపోవడంతో నీరందక ఎండిపోతున్న పంటపొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ఎల్లయ్య, అంజయ్య, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి

దేవరకొండ : సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి నాయకర్ 144వ జయంతిని ఆదివారం ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ చిట్యాల గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలిండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న హాజరై పెరియార్ రామస్వామి నాయకర్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బరపటి వెంకటయ్య, ధర్మపురం శ్రీను,పెరిక విజయ్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ అతిక్రమించిన వ్యక్తికి జరిమానా

మిర్యాలగూడ అర్బన్: బైండోవర్‌ను అతిక్రమించన వ్యక్తికి తహసీల్దార్ జరిమానా విధించారు. మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన బానావత్ సుభాష్ రెండు నెలల క్రితం సారా తయారీకి ఉపయోగించే బెల్లం, గుడుంబా తరలిస్తూ పట్టుబడ్డాడు. అప్పట్లో అతడిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. తిరిగి ఈ నెల 10న గుడుంబా రవాణా చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు చిక్కడంతో తహసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టగా బైండోవర్ నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి రూ.40 వేల జరిమానా విధించారని ఎక్సైజ్ ఎస్ఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

భయబ్రాంతులకు గురిచేయడం సబబు కాదు

కొండమల్లేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు విధుల్లో చేరాలని, ఒత్తిడి తీసుకొస్తూ భయబ్రాంతులకు గురిచేయడం సబబు కాదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లిలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె ఏడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోట్ల శోభ, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, అంజలి, అనురాధ, మమత, తేజవతి, భాగ్య, ధనమ్మ, భారతమ్మ పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో అంగన్‌వాడీల నిరసన

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె ఆదివారం ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు బీఎస్పీ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడీ రాజు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి ఎండీ సయ్యద్, లింగానాయక్, పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు